క్లుప్తంగా

విభజన హామీలు అమలు చేయాలి


కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎచ్చెర్ల మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు. ఏపీ ప్రజలను కేంద్రం మోసం చేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, నాయకులు పి.తేజేశ్వరరావు, బంగార్రాజు, రమణ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ మండల సమావేశం

జి.సిగడాం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సమావేశాన్ని మంగళవారం జి.సిగడాంలో నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ మీసాల సత్యవతి సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ హాజరవుతారన్నారు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ


ప్రకాశరావును పరామర్శిస్తున్న నాయకులు

జి.సిగడాం: నిద్దాం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, జి.సిగడాం సహకార సంఘం చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు కోడలు ప్రశాంతి గుండెపోటుతో ఇటీవల చనిపోయారు. దీంతో ప్రకాశరావు కుటుంబాన్ని పలువురు నాయకులు మంగళవారం పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జిల్లా సెంట్రల్‌బ్యాంకు చైర్మన్ కరిమజ్జి రాజేశ్వరరావు, వావిలపల్లి జగన్నాథంనాయుడు, డాక్టర్ మీసాల రాంబాబు చీపురుపల్లి నాయకులు మీసాల వరహాలనాయుడు, ఆబోతుల జగన్నాథం, పున్నాన అక్కలనాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 309 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఇంటింటా ఓటర్ పరిశీలనలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రణస్థలం రెవెన్యూ కార్యాలయంలో ఉదయం పదిన్నర గంటలకు ఎచ్చెర్ల ఓటర్ నమోదు అధికారి పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరుగు సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులు హాజరై ఓటర్ల జాబితాలోని చేర్పులు, మార్పులు.. తదితర అంశాలపై సలహాలు, సూచనలు తెలుపగలరని కోరారు.

పీఆర్ ఉద్యోగుల జేకేసీ సభ్యుడుగా శేఖర్


జి.శేఖర్

గార: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జాయింట్ కౌన్సిల్ సభ్యుడుగా గార మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న జి.శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శ్రీకాకుళం ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఈయన్ని ఎన్నుకున్నారు. శేఖర్‌ను ఎంపీపీ గొండు రఘురామ్, జెడ్పీటీసీ సభ్యురాలు మార్పు సుజాత, ఎంపీడీవో సంజీవ రమణయ్య, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మార్పు ధర్మారావు అభినందించారు.

ఈక్రాప్ నమోదుకు సిద్ధం కావాలి

శ్రీకాకుళం రూరల్: ఆగస్టు మొదటి వారం నుంచి ఈక్రాప్ నమోదుకు సిద్ధం కావాలని ఎంపీపీ అంబటి నిర్మల కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె వీఏఏలతో ఖరీఫ్-2023కు సంబంధించి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఉషాకుమారి మాట్లాడుతూ.. మండలంలో 5,906 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నట్లు చెప్పారు. ఎరువులు, యూరియా 253 మెట్రిక్ టన్నులు, డీఏపీ 186 మెట్రిక్ టన్నులు 18 రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. అలాగే 432 భూసార పరీక్షల నమూనాలను 27 ఆర్‌బీకేలకు పంపించామన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగపు అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, ఎంపీడీవో రామ్మోహన్ పాల్గొన్నారు.

• వితరణ



జిల్లా కేంద్ర న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యాలయానికి సీనియర్ న్యాయవాది జల్లు తిరుపతిరావు ప్లాస్టిక్ కుర్చీలను వితరణ చేశారు. సుమారు 13 వేల రూపాయల విలువైన కుర్చీలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావుకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాము తదితరులు ఉన్నారు. -శ్రీకాకుళం పాతబస్టాండ్

• వైద్య శిబిరం



తాళ్లవలస గ్రామంలో లావేరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు ప్రారంభించారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు. -లావేరు

• ఆత్మీయ కలయిక



2003-05 విద్యా సంవత్సరంలో ఇక్కడి గురజాడ కళాశాలలో ఎంబీఏ చదువుకున్న విద్యార్థులు హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో కలుసుకున్నారు. దేశ విదేశాల్లో ఉండే 35 మంది విద్యార్థులు కలుసుకుని చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని మురిసిపోయారు. పాత రోజులను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు. పందు రాజగోపాల్ సుధాకర్, కిశోర్, సతీష్, విజయ్‌కృష్ణ, శ్రీనివాస్, సుబ్రంరాజ్, పద్మ, రవిశంకర్ తదితరులు ఉన్నారు. -శ్రీకాకుళం కల్చరల్

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి


కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రమణమూర్తి

రణస్థలం: వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాక్రమంలో 34 పంచాయతీల కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో కాలువలు, చెత్త నిల్వ ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లించాలన్నారు. అలాగే ఏ రోజు చెత్తను ఆ రోజే సేకరించి సంపద కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీల్లో బ్లీచింగ్, సున్నం, సోడియం క్లోరైడ్, ఫినాయిల్ నిల్వ ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వి.ధనుంజయరావు, ఈవోపీఆర్‌డీ ఎ.ప్రభాకరరావు ఉన్నారు.

మూగజీవాలకు తీరిన నీటి కష్టాలు


కేశవరాయునిపురం గ్రామంలోని చెరువులో చేరిన నీరు

లావేరు: మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువుల్లో నీరు చేరింది. దీంతో మూగజీవాలకు తాగునీటి కష్టాలు తీరాయి. మండలంలో గత కొన్ని నెలలుగా సరైన వర్షాలు పడకపోవడం చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయాయి. దీంతో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు నీరు దొరక్క వాటి యజమానులు ఇబ్బందులు పడేవారు. చేతి బోర్లు, వ్యవసాయ బోర్లు వద్ద పెంపకందారులు మూగజీవాలకు నీటిని పెట్టి దాహం తీర్చేవారు. ఇలాంటి పరిస్థితిలో వర్షాలు కురవడంతో సమస్య పరిష్కారమైంది.

జి.సిగడాంలో ఆరోగ్య సర్వే


సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

జి.సిగడాం: మండల కేంద్రంలో సోమవారం జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేను చేపట్టారు. స్థానిక వైద్యాధికారి పొన్నాడ హరితశ్రీ ఆధ్వర్యంలో జిల్లా మాస్ మీడియా ప్రతినిధి పైడి వెంకటరమణ పర్యవేక్షణలో 102, 104, 108 సేవల పనితీరు, గర్భిణులకు అందిస్తున్న వైద్యసేవలపై ఇంటింటి సర్వే చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌హెచ్‌ఎస్ రాము, వీరస్వామి, సీహెచ్‌వో శివప్రసాదరావు, హెచ్‌వీ రమాదేవి, ఏఎన్‌ఎం పద్మ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

చీడిపేటలో వైద్య శిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యసిబ్బంది

జి.సిగడాం: వాండ్రంగి సచివాలయం పరిధి చీడిపేట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జి.సిగడాం వైద్యాధికారి యశ్వంత్, సర్పంచ్ సాకేటి నాగరాజు దీన్ని ప్రారంభించారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్‌వీ రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్యారాణి, హెల్త్‌అసిస్టెంట్ పేడాడ సత్తెరాజు, ఏఎన్‌ఎం అన్నపూర్ణ ఉన్నారు.

సర్వీసు రోడ్డుపై మురుగునీరు

ఎచ్చెర్ల: మండలంలోని కుశాలపురం పంచాయతీ పారిశ్రామిక ప్రాంతం వద్ద సర్వీసు రోడ్డుపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని వాడుకనీరు బయటకు పోయేందుకు కాలువల్లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. అధికారులు స్పందించి కాలువలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

దేశ నాయకుల విగ్రహాలకు వినతిపత్రాలు


మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

టెక్కలి: విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డివిజన్ కేంద్రమైన టెక్కలిలో దేశ నాయకుల విగ్రహాలకు సోమవారం వినతిపత్రాలను అందజేశారు. ఇటీవల చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా టెక్కలిలో బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రాలను అందజేసి తమ డిమాండ్లను నినాదాల రూపంలో విన్నవించారు. కార్యక్రమంలో ఎస్.శ్రీనివాసరావు, ఎస్.లోకేశ్వరరావు, డి.శేఖర్, సురేష్‌కుమార్, గోపాల్, సుదర్శనరావు, ఈశ్వరరావు, కరుణాకర్, శ్యామ్యూల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలాస విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదురుగా ఉన్న స్వాతంత్య్ర సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఈఈ ప్రసాదరావు, డీఈఈ కృష్ణమూర్తి, పలాస, కాశీబుగ్గ, మందస ఏఈలు, ఏవోలు భాస్కరరావు, గార రాజారావు, కొమ్మల గిరేశ్వరరావు, హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గాంధీపార్కు ఆవరణలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జేఎల్‌ఎంలను గ్రేడ్-2 ఉద్యోగులుగా పదోన్నతి కల్పించాలని కోరారు.

భోజన పథకం వర్కర్ల ధర్నా

శ్రీకాకుళం పాతబస్టాండ్: తమ సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్లు కోరారు. ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ముందుగా వాంబే కోలనీ జంక్షన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని, రూ.10 వేలు వేతనం ఇవ్వాలని, మెనూ బిల్లులు పెంచాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, గ్రామీక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ కె.నాగమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావులు కోరారు

5న రంగస్థల కళాకారుల సమావేశం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య నెలవారీ సమావేశాన్ని ఈ నెల ఐదో తేదీన నిర్వహిస్తున్నట్టు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు చిట్టి వెంకటరావు, రామచంద్రదేవ్‌లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. 286వ నెల వారీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరుకు చెందిన ఎస్.వాణిశ్రీ భాగవతారిణిచే 'నర్తనశాల' హరి కథాగానం ఉంటుందన్నారు. కళాకారులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

తిరుమలలో గీతాలాపన


పాటల కచేరిలో పాల్గొన్న మహిళా భక్త మండలి బృందం

టెక్కలి: తిరుమల తిరుపతి దేవస్థానంలో టెక్కలికి చెందిన వేంకటేశ్వర మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో గీతాలాపన(పాటల కచేరి) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఏపీ కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ టంకాల పావనీరాణి ఆధ్వర్యంలో సుమారు 60 మంది ఆధ్యాత్మిక బృందం పాల్గొని అన్నమయ్య సంకీర్తనల గీతాలాపన చేశారు. కార్యక్రమంలో సూర్యకుమారి, అన్నపూర్ణ, అనురాధ, ఎ

మహిళలకు పెరటి తోట విత్తనాలు

మందస: స్వయంశక్తి సంఘాల మహిళలకు పెరటి తోట విత్తనాలను అందజేస్తున్నట్లు సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు తెలియజేశారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో సభ్యులకూ ఈ విత్తనాలను పంపిణీ చేస్తామన్నారు. గ్రూపు లీడర్లు ప్రతినెలా సమావేశాలు నిర్వహించాలన్నారు. రాగుల విత్తనాలను ఇప్పటికే పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో కార్యదర్శి నళిని, కోశాధికారి భానుప్రియ, అకౌంటెంట్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు

ఏజీపీగా గోవిందరావు

ఆమదాలవలస: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది సీపాన గోవిందరావును నియమించినట్లు సోమవారం ఆయన తెలిపారు. 2020లో కూడా గోవిందరావు ఏజీపీగా విధులు నిర్వహించారు. ఆయన పదవీకాలం ఈ సంవత్సరం ఫిబ్రవరితో ముగిసింది. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు సంవత్సరాలు పదవీకాలానికి ఏజీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముంపు పొలాల పరిశీలన

నరసన్నపేట: మండలంలోని జమ్ము పరిధిలోని ముంపు పొలాలను ఆమదాలవలస కేవీకే శాస్త్రవేత్తలు భాగ్యలక్ష్మి, ఉదయ్‌బాబులు సోమవారం పరిశీలించారు. రెడ్డి సతీష్ పొలంలో డ్రమ్ సీడర్‌తో వేసిన నాట్లు ముంపు బారిన పడటంతో వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు పొలాల్లో నీరు లేకుండా ఉంటే డీఏపీ, పొటాష్, యూరియా కలిపి వేయాలన్నారు. పొటాష్ విధిగా వాడాలని రైతులకు సూచించారు. దీంతో వెంటనే వరి బాగా ఏపుగా పెరుగుతుందని, ముంపు నుంచి తేరుకుంటుందన్నారు. స్థానిక ఏడీ రవీంద్రభారతి, ఏఓ కె.సునీత తదితరులున్నారు.

నీరు నిల్వ లేకుండా చూడాలి

ఎల్.ఎన్.పేట: ఇటీవల కురిసిన వర్షాలకు పల్లం ప్రాంతాల్లోని పంట పొలాల్లో నీరు చేరి పొలాలు ముంపు బారినపడ్డాయి. పొలాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి పైడి లతశ్రీ అన్నారు. మండలంలోని దబ్బపాడు, ధనుకువాడ, చిట్టిమండలం, కోవిలాం ప్రాంతాల్లోని ముంపు బారిన పడిన పొలాలను సోమవారం పరిశీలించారు. పొలాల్లో నీరు వెళ్లిపోయేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముంపుబారిన పడిన పొలాల్లో కొద్ది మొత్తంలో యూరియా, పొటాష్ వేయటం వల్ల ముంపుబారిన పడిన పొలంలోని పంట చేను త్వరగా కోలుకుంటుందన్నారు. .

విదేశీ యాత్రకు వెళ్లేందుకు ప్రవేశ పరీక్ష


పరీక్ష రాస్తున్న జ్ఞాహ్నవి

సారవకోట: ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అమెరికా యాత్రకు పంపించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం సోమవారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. దీంట్లో భాగంగా సారవకోట కేజీబీవీ నుంచి ఈ ప్రవేశ పరీక్షకు ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ ముగ్గురులో ఇద్దరు అందుబాటులో లేకపోవడంతో 10వ తరగతిలో 582 మార్కులు సాధించిన యు.జ్ఞాహ్నవితో స్థానిక ఎమార్సీలో అధికారులు ఈ ప్రవేశ పరీక్ష రాయించారు. ఈ పరీక్షను జీసీడీఓ ఎస్.సీరజ పర్యవేక్షించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన 52 మందిని ఎంపిక చేశారని, దాంట్లో జిల్లా నుంచి 10 మంది ఎంపికయ్యారన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి అమెరికా యాత్రకు పంపించనున్నట్లు తెలిపారు. ఏపీఓ నలినీకుమార్, ఎంఈఓ భూలక్ష్మి ఉన్నారు.

కాలిబాటలతో అధిక ప్రయోజనాలు

జలుమూరు: వరి వెదలతోపాటు ప్రస్తుతం వేస్తున్న ఊభాలలో కాలిబాటలు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కె.సురేష్ తెలిపారు. వ్యవసాయ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కాలి బాటలు తూర్పు, పడమర దిశలలో తీయాలన్నారు. ఒక్కో కాలిబాట 20 సెంటి మీటర్ల వ్యత్యాసంతో తీసుకుంటే గాలి, వెలుతురు, సూర్యరశ్మి తగిలి పైరు ఏపుగా పెరిగి దిగుబడికి దోహద పడుతుందన్నారు.

సబ్ కలెక్టర్ స్పందనకు 20 వినతులు


వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 20 వినతులు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ ప్రభుత్వ స్థలాలు, చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలని సర్పంచ్ కె.సంజీవరావు ఫిర్యాదు చేశారు. తనకు దివ్యాంగ పింఛన్ అందజేయాలని ఆదిఆంధ్రావీధికి చెందిన దండాసి దానేషు విన్నవించారు. తమకు ఇంటి స్థలాలు అందజేయాలని కె.జానకమ్మ, బి.నాగవల్లి, కె.శ్రీదేవి, పి.ఇందుమతి తదితరులు విన్నవించారు. కోటబొమ్మాళి మండలం కన్నేవలస గ్రామం సువర్ణసాగరం చెరువులో ఉన్న మురుగు కాలువ పైపులను తొలగించాలని గ్రామస్తులు విన్నవించారు. సంతబొమ్మాళి మండలం కాశీపురంలో సర్వే నంబరు 12-2 లో గల కోనేరులో ఆక్రమణలు తొలగించాలని వలంటీర్ జనార్దనరావు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఏవో బి.రాజమోహన్ ఉన్నారు.